క్లుప్తంగా

బోర్డు నిధులు నిర్మాణ కార్మికులకు వెచ్చించాలి

కొవ్వూరు: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వెచ్చించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .సుందరబాబు కోరారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. సమస్యల సాధనకు ఏప్రిల్ 5,6 తేదీల్లో తలపెట్టిన ఛలో డిల్లీ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో మద్దుకూరి దొరయ్య, మైగాపుల నాగేశ్వరరావు, రేఖ నాగేశ్వరరావు, జొన్నల రాంబాబు, ఎస్కే వలీ, ఎస్కే ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

రజకుల చెరువుల్లో పూడికలు తీయించాలి

గోపాలపురం: ఉభయ గోదారి జిల్లాల్లోని రజకుల చెరువుల్లో అధికారులు పూడికలు తీయించి, రజక వృత్తిదారుల జీవనోపాధికి సహకరించాలని రజక సంఘం పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య కోరారు. మండలంలోని సగ్గొండ పంచాయతీ గోపవరం గ్రామంలోని రజకుల చెరువులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కట్లయ్య మాట్లాడుతూ జిల్లాలోని రజకుల చెరువులు పూడుకుపోవడం వల్ల రజక వృత్తికి విఘాతం కలుగుతోందన్నారు. సగ్గొండ పంచాయతీ సర్పంచ్ యండపల్లి శేఖర్ బాబు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో రజకుల పూడికతీత పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రజక సంఘ నాయకులు ఊనగట్ల నాగపోశికృష్ణ , లింగాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

11న జాతీయ మెగా లోక్ అదాలత్

కొవ్వూరు: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈనెల 11న నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి పి.అన్నపూర్ణ సూచించారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఖర్చులు, సమయం ఆదా చేసుకోవచ్చని ఆమె అన్నారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, బ్యాంకు లావాదేవీల కేసులతో పాటు కుటుంబ తగాదాలు, ఇతర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

భూముల రీ సర్వేతో రైతులకు మేలు



డ్రోన్ సహాయంతో సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

గోపాలపురం: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వేతో సన్న,చిన్నకారు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తహసీల్దార్ బి.రవీంద్రనాథ్ అన్నారు. గోపాలపురంలో మంగళవారం డ్రోన్ సహాయంతో భూముల సర్వే చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, సర్పంచ్ పైడి శిరీష, వైఎస్సార్ సీపీ నాయకులు వెలగా శ్రీరామమూర్తి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, వింత అమర ప్రసాద్‌రెడ్డి, ఉప సర్పంచ్ ముల్లంగి శ్యామ్‌సుందర్‌రెడ్డి, కార్యదర్శి కె. చినవెంకాయమ్మ, డిప్యూటీ తహసీల్దార్ కె.కృష్ణ, దాసరి కుటుంబరావు మండల, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

- హోం మంత్రి తానేటి వనిత
- కుమారదేవంలో గడప గడపకూ..



కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటున్న హోం మంత్రి తానేటి వనిత



ద్వారకాతిరుమల మండలం సీహెచ్ పోతేపల్లిలో లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

కొవ్వూరు: రాజకీయ పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని హోం మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. మండలంలోని కుమారదేవం గ్రామంలో మూడో రోజు మంగళవారం ఆమె గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుంటుబానికి ఎంతెంత లబ్ధి చేకూరిందో వివరించారు. గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చూపించారు. మరికొన్ని సమస్యలను నమోదు చేసుకున్నారు. సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, కుమారదేవం సర్పంచ్ కాసాని దుర్గ, ఎంపీటీసీ సభ్యురాలు యండపల్లి నటరాజరాణి, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్ష, గౌరవాధ్యక్షులు సుంకర సత్యనారాయణ, గన్నమని వీరవెంకట్రాజు (రాజు), కుమారదేవం ఎత్తిపోతల పథకం రైతు సంఘం అధ్యక్షుడు గోలి శ్రీనివాస్, స్థానిక నాయకులు గోరిజాల పేర్రాజు, కోడూరి సత్యనారాయణ, కాట్రు అనితశ్రీ ,గంధ శ్రీనివాస్, కాసాని దుర్గారావు, అడపాల దుర్గారావు, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ద్వారకాతిరుమల: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని సీహెచ్ పోతేపల్లిలో మంగళవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలు, వాటి ద్వారా చేకూరుతున్న ప్రయోజనాన్ని లబ్ధిదారులకు వివరించారు. అలాగే వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాంకేతిక సమస్యల కారణంగా ఇంకా అర్హులెవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వెంటనే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, సర్పంచ్ పోల్కంపల్లి అనిల్‌బాబు, జెడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూల్, ఎంపీటీసీ సభ్యుడు పల్లపాటి ధర్మారావు, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, బొండాడ వెంకన్నబాబు, యాచమనేని నాగేశ్వరరావు, బసివిరెడ్డి వెంకట్రామయ్య, చెలికాని ప్రవీణ్‌కుమార్, చెలికాని బుల్లియ్య, దాకారపు బంగారమ్మ, ఉప్పల మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిన వెంకన్న ట్రస్టుబోర్డు మెంబర్‌గా మణి



కొవ్వూరులో హోం మంత్రి తానేటి వనితకు కృతజ్ఞతలు చెబుతున్న చిట్టూరి అన్నవరం, మణి దంపతులు

కొవ్వూరు: పట్టణంలో 23వ వార్డుకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు చిట్టూరి వీర వెంకట సత్యనా రాయణ ప్రసాద్ (అన్నవరం) సతీమణి మణి ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆమెకు నియామక ఉత్తర్వులు అందాయి. ఈ పదవి కేటాయించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రావడానికి సహకరించిన స్థానిక మంత్రి తానేటి వనితకి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి మణి మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. ఆమె నియమాకంపై ఏఎంసీ చైర్మన్ వల్లభొట్టి గంగాధర శ్రీనివాస్, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

చిన్నాయగూడెం నుంచి అనసూయ..



ఆచంట అనసూయ

దేవరపల్లి: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.హరి జవహర్‌లాల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాలకవర్గం రెండేళ్ల ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నూతన పాలకవర్గ సభ్యురాలిగా దేవరపల్లి మండలం చిన్నాయగూడెంకు చెందిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ మహిళా కన్వీనర్ ఆచంట అనసూయ నియమితులయ్యారు. పాలకవర్గంలో 14 మంది సభ్యులను నియమించారు. అలాగే గోపాలపురం మండలం పెద్దాపురానికి చెందిన తానంకి గంగరాజు, అదే మండలంలోని బుచ్చింపేటకు చెందిన పాయం మంగతాయారు కూడా పాలకవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. వీరందరూ గురువారం ఉదయం 10 గంటలకు కొండపైన మాధవ కల్యాణ మండప సముదాయంలో ప్రమాణ స్వీకారం చేస్తారు.

సమన్వయంతో అభివృద్ధికి సహకరించండి

- ఎంపీపీ వీరాస్వామి
- చాగల్లు మండల పరిషత్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న సభ్యుడు తిరుమలరావు, చిత్రంలో ఎంపీపీ తదితరులు

చాగల్లు: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ మట్టా వీరాస్వామి సూచించారు. చాగల్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జరిగింది. సమావేశానికి కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై చిక్కాల పాలెం ఎంపీటీసీ సభ్యుడు పిల్లి తిరుమలరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. షుగర్ ఫ్యాక్టరీ నుంచి మీనానగరం వరకూ అర్ అండ్ బీ రహదారిపై వీధి దీపాలు ఏర్పాట్లు చేయాలని కో-ఆప్షన్ సభ్యుడు ఎస్కే బాషా సూచించారు. ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయనన్నారు. తమ గ్రామంలో అభివృద్ధి పనులకు ఏడాదిగా మండల పరిషత్ నుంచి నిధులను కేటాయించక పోవడంపై బ్రాహ్మణగూడెం ఎంపీటీసీ సభ్యుడు ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు అసహనం వ్యక్తం చేశారు. ఎస్.ముప్పవరం సర్పంచ్ ముప్పిడి మహాలక్ష్ముడు మాట్లాడుతూ తమ పంచాయతీకి ఆదాయ వనరులు లేనందున, మండల పరిషత్ నిధులను కేటాయించాలని కోరారు. మండలంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సమావేశానికి నివేదించారు. ఏఓ కె.వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు చేస్తున్నామని, ఎలుకల నివారణకు ఆర్‌బీకేల వద్ద ఎలుకల మందు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. హౌసింగ్ ఏఈ ఏడుకొండలు మాట్లాడుతూ గృహ నిర్మాణ లబ్ధిదారులకు సిమెంట్, స్టీల్ చాగల్లు, ఊనగట్ల, నందిగంపాడు, మల్లవరం గ్రామాల గోదాముల ద్వారా అందిస్తున్నామన్నారు. ఎంఈవో వి.ఖాదర్‌బాబు, సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్ రాజమణి కూడా ప్రసంగించారు. ఎంపీడీవో బి.రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహించరాదన్నారు. వైస్ ఎంపీపీ చెల్లింకుల శ్రీవిజయ, ఎంపీటీసీ సభ్యులు అత్కూరి గోపీచంద్, ఇంటి కృష్ణవేణి, ఉభా భాగ్యవతి, ఉన్నమట్ల విజయకుమారి, ఎస్. అర్జున రావు, తాళ్లూరి రమ్య, లకంసాని నాగసూర్య ప్రభావతి, సర్పంచులు పాల్గొన్నారు.

మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు జైలుశిక్ష

కొవ్వూరు: మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన మండలంలోని ఐ.పంగిడి గ్రామానికి చెందిన చీపుళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తికి ఆరు నెలల జైలుశిక్ష , రూ.1,00 జరిమానా విధిస్తూ సెకండ్ అడిషనల్ అండ్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కె.శారదాంబ తీర్పు చెప్పారని కొవ్వూరు రూరల్ ఎస్సై జి.సతీష్ మంగళారం తెలిపారు. ఐ.పంగిడిలో 2019లో ఒక మహిళతో శ్రీనివాస్ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్టు అప్పట్లో హెడ్‌కానిస్టేబుల్ కె.శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు.అప్పటి ఎస్సై కె.రామకృష్ణ కేసు విచారణ జరిపి, చార్జిషీటు దాఖలు చేశారు. విచారణ అనంతరం శ్రీనివాస్‌పై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ శిక్ష విధిస్తూ తీర్పు నిచ్చినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ డి.బాబురావు వాదనలు వినిపించినట్టు ఎస్సై చెప్పారు.

అఖిలభారత సాయి మాస్టర్ భక్త సమ్మేళనం ప్రారంభం

ఉండ్రాజవరం: అఖిల భారత సాయి మాస్టర్ భక్త సమ్మేళనం మంగళవారం స్థానిక సుధీంద్రబాబు బృందావన ప్రాంగణంలో మొదలైంది. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం ఈ నెల తొమ్మిదో తేదీతో ముగుస్తుంది. దత్తాత్రేయ స్వామి, షిర్డీసాయి, అవధూత చివటం అమ్మ, సురేంద్ర బాబు భరద్వాజ మాస్టారులతో సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం సుధీంద్రబాబు బృందావనం వరకూ నగరోత్సవం నిర్వహించారు.

సంపూర్ణ పోషణ ద్వారా పౌష్టికాహారం

- మునిసిపల్ చైర్ పర్సన్ రత్నకుమారి
- గర్భిణులు, బాలింతలకు పంపిణీ



పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న మునిసిపల్ చైర్ పర్సన్ రత్నకుమారి

కొవ్వూరు: వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తోందని మునిసిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. పట్టణంలోని నాలుగో వార్డులో మంగళవారం నిర్వహించిన పోషకాహార పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పట్టణంలోని 6,8,9,10 అంగన్‌వాడీ కేంద్రాలకు నాలుగో వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడారు. కేజీ చొప్పున రాగి, జొన్నపిండి, 250 గ్రాముల వేరుశనగ చిక్కీ, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల ఎండు ఖర్జూరం, 2.5 లీటర్ల పాలు, 25 కోడిగుడ్లు, 2.5 కేజీల బాలామృతం ఒక్కో లబ్ధిదారుకు చైర్‌పర్సన్ అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అర్.విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, చిన్నారుల తల్లులు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

నాలుగో వార్డులో పర్యటన

మునిసిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి మంగళవారం నాలుగో వార్డులో పర్యటించి, ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.15వ ఆర్థిక సంఘం నిధులు రూ.11.75 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డును పరిశీలించారు. మునిసిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ భావన రాజేష్(బెన్ని), కాంట్రాక్టర్ దావాల సత్యనారాయణ, సిబ్బంది ఆమె వెంట ఉన్నారు.

ఘనంగా ముత్యాలమ్మవారి వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో ముత్యాలమ్మ తల్లి

నల్లజర్ల: మండలంలోని చోడవరం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి 17వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. కార్యక్రమంలో రెండో రోజు భోగవల్లి రామారావు, రాజ్యలక్ష్మి దంపతులతో పాటు మరో ఐదుగురు దంపతులు ప్రత్యేక పూజలు,అర్చనలు చేశారు.అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. బుధవారం ఉదయం 11 గంటల నుంచి ఆలయం వద్ద అఖండ అన్న సమారాధన జరుగుతుందని ఉత్సవ కమిటీ తెలిపింది. భక్తులంతా ఈకార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

దివ్యాంగుడికి మూడు చక్రాల రిక్షా అందజేత



సత్తిబాబుకు ట్రై సైకిల్ అందజేస్తున్న హోప్ ఫోర్ స్పందన సంస్థ ప్రతినిధులు

నిడదవోలు: బడ్డీ కొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్న పట్టణంలోని వడ్డీల పేటకు చెందిన దివ్యాంగుడు జుత్తుక సత్తిబాబుకు ఓ సంస్థ రూ.40 వేల విలువైన మూడు చక్రాల బ్యాటరీ రిక్షా అందజేసింది. ఆమెరికా నుంచి అందే నిధులతో నడిచే హోప్ ఫోర్ స్పందన సంస్థ సత్తిబాబుకు ఈ మూడు చక్రాల బ్యాటరీ రిక్షా అందజేసింది. కార్యక్రమంలో హోప్ ఫోర్ స్పందన సంస్థ తెలంగాణ కో-ఆర్డినేటర్ అరికపూడి రఘు, ఏపీ కో-ఆర్డినేటర్ దండే గణేష్‌బాబు, హృదయాలయం మానసిక దివ్యాంగుల పాఠశాల నిర్వాహకులు బలగం విశాలాక్షి, జ్యోతిర్మయి దివ్యాంగుల సంఘం అధ్యక్షులు ర్యాలీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉనకరమిల్లిలో అన్న సమారాధన

నిడదవోలు రూరల్: మాఘ మాసంలోని మొదటి మంగళవారాన్ని పురస్కరించుకుని మండలంలోని ఉనకరమిల్లి గ్రామంలోని అభయాంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధనకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు.

శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి పెట్టాలి

నిడదవోలు రూరల్: గ్రామస్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణపై సచివాలయ మహిళా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్సై షేక్ సుభానీ సూచించారు. మండలంలోని మహిళా పోలీసులతో సమిశ్రగూడెం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, బాల్య వివాహాలు, తగాదాలు వంటివి జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏఎస్సైలు పరమ హంస, గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కాలనీకి విద్యుత్తు సౌకర్యం

నిడదవోలు రూరల్: వైఎస్సార్ జగనన్న కాలనీల్లో విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని ట్రాన్స్‌కో నిడదవోలు డీఈ శ్రీధర్ అన్నారు. మండలంలోని మునిపల్లి జగనన్న కాలనీలో రూ.7.89 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను మంగళవారం పరిశీలించారు. సర్పంచ్ వెలగన నరేష్, ఏఈ బీవీ రమణామూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లజర్ల: మండలంలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ జోగేశ్వరరావు సూచించారు. అనుమునిలంక, నబీపేట, నల్లజర్ల, అయ్యవరం గ్రామాల్లో ఒక్కొక్కటి, దూబచర్లలో ఐదు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ సాయంత్రం 5 గంటలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.13న దరఖాస్తుల పరిశీలన, 14న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. 15న అభ్యర్థుల ఎంపిక 16న శిక్షణ,17వ తేదీ నుంచి వలంటీర్‌గా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు.

యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు

కొవ్వూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల జూనియర్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ నియమించినట్టు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ వీటీవీవీ సత్యనారాయణ మంగళవారం తెలిపారు. చైర్ పర్సన్‌గా ప్రిన్సిపల్ పి.సుజాత, కో-ఆర్డినేటర్‌గా వైస్ ప్రిన్సిపల్ వి.ఆనందజ్యోత్స్న, మరో పది సభ్యులతో ఈ కమిటీని నియమించినట్లు సీఐ తెలిపారు.

మెయిన్ పరీక్షకు ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు



కానిస్టేబుల్ మెయిన్ పరీక్షకు ఎంపికైన అభ్యర్థులను అభినందిస్తున్న మానవత సంస్థ సభ్యులు

తాళ్లపూడి: కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి అభ్యర్థులకు ఆర్థిక సాయం అందజేస్తామని మానవత స్వచ్చంద సంస్థ మండల శాఖ గౌరవాధ్యక్షుడు సింహాద్రి జనార్దనరావు అన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన వారిలో ఏడుగురు కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. తాళ్లపూడిలో మంగళవారం వారిని అభినందించారు.మానవత స్వచ్ఛంద సంస్థ మండల శాఖ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో ప్యాసైన హేమంత్, గౌతమ్, రాఘవేంద్ర, అనూష, సంధ్య, కళ్యాణి, సత్యదుర్గలకు మళ్లీ ఉన్నత శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఆ సంస్థ రీజనల్ చైర్మన్ విజ చంద్రయ్య, సభ్యులు సీహెచ్ ఆంజనేయులు, పెమ్మాడి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



కొవ్వూరులో వాసవీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న నాయకులు

కొవ్వూరు: వాసవీ క్లబ్ కొవ్వూరు శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సందడిగా నిర్వహించారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా తీగెల రవికుమార్, కార్యదర్శిగా నాగుబండి మూర్తి, కోశాధికారిగా చక్కా సూర్యగౌతమ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఉపాధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. వాసవీ క్లబ్ జిల్లా ఇంటర్నేషనల్ అదనపు కోశాధికారి నాగసూరి మురళీమోహనరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్దుల సోమరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు మద్దుల సత్యనారాయణ, ఇంటర్నేషనల్ ప్రోగాం కో-ఆర్డినేటర్ వలివేటి ప్రసాద్, గ్రంధి ప్రవీణ్, కాకి అనిల్ సూర్య, వంకాయల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని చితకబాదాడంటూ టీచర్‌పై ఆరోపణ

చాగల్లు: ఓ విద్యార్థిని ఉపాధ్యాయుడు కర్రతో చితకబాదిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హోం వర్క్ చేయలేదనే కోపంతో చాగల్లు మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల్లో నాలుగో తరగతి విద్యార్థి వీపుపై ఉపాధ్యాయుడు కర్రతో దద్దుర్లు వచ్చేలా సోమవారం గట్టిగా కొట్టాడు. ఆ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఆ విద్యార్థి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.దీనిపై ఎంఈవో వి.ఖాదర్‌బాబుని 'సాక్షి' వివరణ కోరింది. పాఠశాలలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు.